జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం






పవిత్ర రంజాన్ వేళ మంగళగిరిలో పేద ముస్లిం మైనార్టీ సోదరుడు నివాసంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గోన్న మంత్రి లోకేష్

## సీఎంఓలో మంత్రుల వేగులు?

- ఏపీసీఎంఓపై కొందరు మంత్రుల నిఘా?
- వ్యతిరేకంగా వచ్చే మీడియా క్లిప్పింగుల మేనేజ్
- ఆయా మంత్రులపై ఫిర్యాదులు వచ్చినా బేఫికర్
- సీఎం వరకూ వెళ్లకుండా మేనేజ్?
- పార్టీ ఆఫీసు నుంచి వెళ్లిన ఓ పీఆర్వో చక్రం తిప్పుతున్న వైనం
- గతంలో వైసీపీ నేత పేరుతో వ్యాసం రాసిన వైచిత్రి
- ఓ ఐఏఎస్ చొరవతో సీఎంఓలో పీఆర్వో ఉద్యోగం
- అందరికంటే ముందుగనే పీఆర్వో పోస్టింగ్
- ఓ యువ ఐఏఎస్ వద్ద పనిచేసే మరో 'చంటి' ఉద్యోగి 'శ్రమదానం'
- ఓ తూర్పు గోదావరి మంత్రి పేషీ అత్యుత్సాహం
- పేషీలో ఓ సాధారణ జూనియర్ అసిస్టెంట్ సాహసం

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

సహజంగా మంత్రుల పేషీలు, కార్యాలయాలపై నిఘా దళం ద్వారా సీఎంఓ కన్నేస్తుంటుంది. కానీ ఏపీలో వ్యవహారం ఇందుకు రివర్సు. మంత్రులే సీఎంఓపై కన్నేస్తున్న వైచిత్రి. సీఎంఓకు తమకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులు సీఎం- సంబంధిత శాఖ అధికారికి చేరకుండా.. చివరాఖరకు మెయిల్స్ కూడా మధ్యలోనే మాయం చేసే.. కొత్త సంస్కృతికి తెరలేచిందన్నది ఓ సరికొత్త చర్చ.

పాలన వ్యవస్థను సమన్వయపరచి.. శాసించే ముఖ్య మంత్రి కార్యాలయానికి ఉన్న ప్రాధాన్యం ఏమిటన్నది ప్రత్యే కించి చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రుల పనితీరుపై నివేదికలు తెప్పించుకోవడం, సమావేశాల్లో వారి పనితీరుపై పెదవి విరిచి, పద్ధతి మార్చుకోకపోతే మార్చేస్తానని హెచ్చరిస్తున్న నేపథ్యంలో.. కొందరు మంత్రుల్లో అతి తెలివి పెరిగి, అది ఏకంగా సీఎంఓపైనే నిఘా వేసేంత వరకూ వెళ్లడం ఆశ్చర్యం. అంటే.. తమపై వచ్చే వివిధ ఫిర్యాదులు సీఎం వరకూ వెళ్లకుండా సీఎంఓలోనే సొంత యంత్రాంగం ఏర్పాటుచేసుకోవడం లాంటి ముందుచూపన్నమాట!

ఇది చూడటానికి, వినడానికి ఆశ్చర్యంగా ఉండవచ్చు. ఒక సాధారణ ఉద్యోగి మంత్రి గారి పేషీని శాసించడం ఏమిటి? మంత్రిగారి కుటుంబానికి నమ్మకస్తుడిగా మారడమేమిటని ఆశ్చరపోవచ్చు. ఆ సాధారణ ఉద్యోగి బడా అధికారులను బదిలీ చేయించడం ఏమిటని బిత్తరపోవచ్చు. సీఎంఓలో పనిచేసే వారితో చేతులు కలిపి, తన శాఖ మంత్రికి వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులు ఎలా అడ్డుకుంటారని నోరెళ్లబెట్టవచ్చు. కానీ ఇది నిఖార్సయిన నిజం.

ఇక వివరాల్లోకి వెళితే... ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పేషీలో పనిచేసే ఓ ఉద్యోగి, చాలాకాలం క్రితం డిప్యుటేషన్‌పై ఆ పేషీలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరాడు. ఆ శాఖ కాకినాడ, రాజమండ్రి విభాగాల్లో అతనో సాధారణ ఉద్యోగి. ఎంతోమంది దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసి, టీ-కాఫీలు తెచ్చిన వ్యక్తి.. ఇప్పుడే అదే అధికారులను మంత్రి పేషీలో ఉన్న తన చుట్టూ తిప్పించుకుంటున్న వైచిత్రి ఇది.

కనిపించేందుకు ఆయన జూనియర్ అసిస్టెంటే అయినప్పటికీ, చూడ్డానికి స్వాతిముత్యం కమలహాసన్‌లా కనిపించినప్పటికీ.. పేషీలో తెరవెనుక పనులన్నీ అతగాడే చక్కబెడతారన్న విమర్శలు లేకపోలేదు. ఆయా శాఖలోని మూడు, నాలుగు విభాగాల్లో పనిచేసే అధికారులను ఎప్పుడు బదిలీ చేయాలి? ఎవరిని బదిలీ చేయాలి? దాని రేటెంత? అన్నది 'కొసరు బావగారి'తో కలసి చర్చించి ఖరారు చేస్తారన్న పేరుంది. ఒక్కముక్కల్లో చెప్పాలంటే 'షాడో మంత్రి' అన్నమాట! అందుకే ఆ కుటుంబానికి తనలో నాలుకయి పోయారట!!

ఇటీవల గుంటూరులో ఉన్న టుబాకో కంపెనీలకు 'ప్రభుత్వ ఉత్తర్వుల వెసులుబాటు' ఇచ్చిన సందర్భంగా వచ్చిన ముడుపులు, ఏదైనా పేలుళ్లు జరిగితే మళ్లీ వాటిని తెరిపించేందుకు దక్షిణ వ్యవహారాలన్నీ ఆయనే చూసుకుంటారట. దానితో అతగాడిపై అందరికీ నమ్మకం పెరిగిన ఫలితంగా, ఇప్పుడు ఆ శాఖలో 'చక్ర'ం తిప్పే స్థాయికి ఎదిగారట. తన 'గోదావరి' తెలివితేటలతో, అందరినీ బోల్తా కొట్టించడంలో నిష్ణాతుడన్న పేరుంది.

అయితే ఇటీవలి కాలంలో మంత్రి పేషీ వ్యవహారాలు మీడియాకెక్కడంతో, అందరి దృష్టి ఆ పేషీపై పడింది. మంత్రి గారి నియోజకవర్గంలో ఆ కథనాలు రచ్చకెక్కాయి. ఇప్పటికే 'కొసరు బావగారు' పేషీలో సేదదీరుతున్నారు. మళ్లీ మధ్యలో 'రామచంద్రాపురం ఆత్మ' రాకపోకలు అదనం. అసలు పేషీలో ఏం జరుగుతోందో తెలియని

మిగతా.. 2లో



## ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీ

- ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది
- ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.
- సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.
- అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు


చెన్నై: ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారాంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్- 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

### ప్రపంచం చూపు ఇక భారత్ వైపే

1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా

మిగతా.. 2లో



04

రూ.259 కోట్లు అదనపు కేంద్రనిధులు కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్



04

పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'

## మహిళలు భయాన్ని వీడి ధైర్యంగా ముందడుగు వేయాలి

- గత పాలకులు పథకాలు అమలు చేయకుండా మోసం చేశారు
- అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- 3వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం, మహానాడు: ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని నారా భువనేశ్వరి అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి

మిగతా.. 2లో




## కొత్త మనిషిలోకి గుండె ప్రయాణం

- లోకేష్ పెద్ద మనసుతో 'బతికిన గుండె'

గుండె అంటే "ఉన్నది" అనే భాష, మెదడు అంటే "ఎందుకు" అనే ప్రశ్న... ఈ రెండూ కలిస్తేనే మనిషి అనే రహస్యం!

భయం, ఆనందం, ప్రేమ... ఇవన్నీ మెదడులోని న్యూరాన్ల నాట్యం. ఆ నాట్యానికి అనుగుణంగా గుండె తన సవ్వడిని, లయని మారుస్తుంది. మెదడు లేకపోతే గుండె అనుభూతులు కేవలం రసాయన ప్రతిచర్యలు మాత్రమే.

గుండె ఊపిరి ఆగిపోతే మెదడు చనిపోతుంది. కానీ, మెదడు ఆగిపోతే గుండె ఎందుకో కొద్దిసేపు కొట్టుకుంటూనే ఉంటుంది. బహుశా, ఆ మెదడు అనుభవించిన జ్ఞాపకాల బాధతో కావచ్చు, లేదా మరో కొత్త మెదడులోని న్యూరాన్లతో తన సవ్వడిని పంచుకునే ఆశతో కావచ్చు.


ఇలా జరగాలంటే, ఆ మరణించిన మెదడు మనిషి తాలూకా వారికి ఎన్నో అనుభూతులను పంచి ఉండాలి. ఆ గుండె మరో మనిషి ప్రాణాన్ని



నిలబెడితే, ఆ అనుభూతులు తీసుకున్నవారిలోనూ కొనసాగుతాయని నమ్మే గొప్ప మనస్సు వున్న మనుషులు ఆ గుండె తాలూకా వారికి ఉండాలి.


అంతేకాదు, ఆ గుండె ప్రయాణం వేగంగా జరగాలి. ఆ వేగానికి అంతే వేగంగా స్పందించే లోకేష్ లాంటి మంచి మనుషులు ఉండాలి.

గుంటూరు నుండి చెరుకూరి సుష్మ గారి గుండె శ్రీవారి పాదాల చెంత తిరుపతికి చేరింది. అక్కడ తెనాలికి చెందిన ఒక వ్యక్తికి అమర్చారు. రమేష్ హాస్పిటల్ చేసిన విజ్ఞప్తికి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి సాయం చేసిన లోకేష్ గారికి, సుష్మ గారి కుటుంబ సభ్యులకు, ఆ వైద్యులకు అభినందనలు. విజయవంతంగా అమర్చుకున్న తెనాలి వ్యక్తికి శుభాకాంక్షలు.



ఈ దృశ్యంలో, సుష్మ గారి గుండెకు చివరి వీడ్కోలు చెప్పడానికి ఆమె కుమార్తె ఆ వాహనంలోకి ఎక్కి దిగుతుంటే, వ్రాస్తున్న నా కళ్లలో నీరు తిరిగింది. ఆ గుండె తన తల్లి జ్ఞాపకాలను, అనుభూతులను మోసుకుని వెళ్తోందని ఆ చిన్నారి మనసు తల్లడిల్లింది. ఆ క్షణం, గుండె కేవలం ఒక అవయవం కాదని, ప్రేమ, జ్ఞాపకాలు, బంధాల వారసత్వమని నాకు అర్థమైంది.

- చాకిరేవు



08

"కోనోకార్పస్" నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామం



03

ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోలు

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 29, మార్చి 2025 ‖

# నాయుడే నాయకుడయ్యారు!

(భూమా బాబు)

ఓ స్టూడెంట్ ఇవాళ మద్రాస్ ఐఐటీకి వచ్చాడు..!

గతంలో రావాల్సిన ఆయన, డెబ్బై ఏళ్లకు పైగా వయసులోనూ యువకుడిలా వచ్చాడు.

మండే మద్రాస్ ఎండలు, పార్లమెంట్ సభ్యత్వాల పునర్విభజన, భాషా రాజకీయాల వేడి మద్రాసులో ఉన్నప్పటికీ...

మూడు వేల మందికి పైగా పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులు, ఐఐటీ ఫ్యాకల్టీ బృందం లేచి నిలబడి ఘన స్వాగతం పలికారు.

'మా కార్యక్రమానికి ఎవరిని పిలవాలా అని ఆలోచించినప్పుడు మీ పేరు తప్ప మరో ఆలోచన రాలేదు' అని ఐఐటీ పాలక అధికారి గర్వంగా





చెప్పగానే కరతాళ ధ్వనులు మిన్నంటాయి.

వచ్చింది నిత్య విద్యార్థి, ప్రపంచ వ్యాప్తంగా గౌరవించే రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు. దేశంలో వచ్చిన పాలసీలు, వాటి ఫలితాల గురించి ఆయన చెబుతున్నారు. పబ్లిక్ పాలసీల వల్ల 90వ దశకం వరకు దేశం ఎలా నష్టపోయింది, సంస్కరణలతో ఎలా పురోగమించిందో ఉదాహరణలతో వివరించారు.



20 స్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో వందకు పైగా ఇంజినీరింగ్ కాలేజీలు ఎలా వచ్చాయో, దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఎలా సాధించిందో చెబుతుంటే ప్రతి తెలుగువాడి గుండె గర్వంతో నిండిపోయింది. పాలసీల వల్ల కొన్ని దేశాలు బాగుపడవచ్చు, కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. కానీ ప్రజల కోసం ఉత్తమ పాలసీలు తెచ్చే మా రాజకీయ పార్టీని మర్చిపోవద్దని ఆయన అన్నారు.

మీరు ఏది కనిపెట్టినా మా ఆంధ్రప్రదేశ్‌కు రండి. యూజ్ కేసులు, పీఓసీలతో మేము సహకరించి ధ్రువీకరిస్తాం. మీకు అది ప్రపంచ గుర్తింపు తెస్తుంది అని ఆయన చెప్పగానే దేశ వ్యాప్తంగా హాజరైన పరిశోధకుల హర్షాతిరేకాలు మిన్నంటాయి.

ఉత్తర భారత జనాభా ఎక్కువ, మీరు కూడా పిల్లల్ని కనండి. ముఖ్యంగా ఇక్కడి యువతకు చెబుతున్నా. లేదంటే ఉత్తర భారత జనాభా ఇక్కడికి వస్తారు అని సిగ్గుపడుతున్న యువతకు మొహమాటం లేకుండా అర్థమయ్యేలా చెప్పారు.

ప్రపంచంలో భారతదేశం మొదటి లేదా రెండో స్థానంలో ఉంటుంది. ఎవరికైనా అనుమానాలు ఉంటే వదిలేయండి అని దేశం పట్ల యువతలో గౌరవాన్ని, నమ్మకాన్ని నింపుతుంటే విద్యార్థులు ఆనందంతో, గర్వంగా చప్పట్లు కొట్టి ఆమోదం తెలిపారు.

ఐఐటీకి రెండు వందల కోట్లకు పైగా విరాళం ఇచ్చిన తెలుగు దాత పేరును ప్రస్తావిస్తూ విద్యకు ఇచ్చే వితరణతో కలిగే సంతృప్తి సంపాదన కంటే ఎక్కువ ఆనందాన్ని ఇస్తుందని దాతృత్వానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తూ అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా తయారు చేస్తానని, యువకులు అడిగిన గ్రీన్ ఎనర్జీ నుంచి విద్యలో తెస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి ఓపికగా వివరించారు.

చివర్లో పరిశోధకుల ఆవిష్కరణలను ఆసక్తిగా తెలుసుకుంటానని వెళ్లి, ఆవిష్కర్తలు వివరిస్తుంటే విద్యార్థిలా వింటూ.. సైబర్ కమాండో విద్యార్థులుగా ఉన్న ఆంధ్ర పోలీసులతో కలిసి ఫోటోలు దిగారు.

పాలకులు ఐఐటీలకు వెళ్లడం అరుదు. కానీ నాయుడు లాంటి నిత్య విద్యార్థి వెళితే వారిలో వచ్చే ఉత్సాహం, భవిష్యత్తు పట్ల కలిగే నమ్మకం అక్కడి విద్యార్థుల మొహాల్లో స్పష్టంగా చూస్తుంటే నా భావోద్వేగాన్ని వర్ణించడానికి పదాలు దొరకడం లేదు. ఆంధ్రా అదృష్టం ఈ స్టూడెంట్.

# సీఎంఓలో మంత్రుల వేగులు?

**మొదటి పేజీ తరువాయి..**

గందరగోళం. ఈలోగా సదరు జూనియర్ అసిస్టెంట్.. తనకు సరిపడని అధికారులపై, తానే ఒక ఆకాశరామన్న ఉత్తరం రాయిస్తుంటాడు. ఫలానా అధికారి ఫలానా సంవత్సరంలో అవినీతికి పాల్పడ్డారు. కాబట్టి విచారణ చేయాలని ఆ లేఖలో ఫిర్యాదు చేయిస్తుంటారు.

అవి మంత్రి గారికి చేరిన తర్వాత.. తనకు నచ్చిన మరో అధికారితో విచారణ చేయించి, ఆకాశరామన్న ఫిర్యాదు చేసిన అధికారిని సస్పెండ్ చేయిస్తారు. తర్వాత ఆయన స్థానంలో తాను కోరుకున్న అధికారికి, పోస్టింగ్ ఇప్పించడం సదరు జూనియర్ అసిస్టెంట్ స్పెషాలిటీ. ఆరకంగా ఆ శాఖను, తన సామాజికవర్గానికి చెందిన వారితో నింపేస్తున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఈ విషయం తెలియక ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు కూడా గుడ్డిగా నిర్ణయాలు తీసుకుంటున్న మరో వైచిత్రి. చివరకు ఆ ఆకాశరామన్నల పేర్లు, అడ్రసులు కూడా ఒకటే కులానికి చెందిన వారివే కావడం విశేషం.

సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు మతప్రచారం చేయకూడదు. కానీ మంత్రి పేషీలో పనిచేసే ఈ జూనియర్ అసిస్టెంట్ ఏకంగా చర్చిలో పాస్టర్‌గా పనిచేస్తుండటం విశేషం. పైగా తాను ప్రతి ఆదివారం తన ఎదురుపాక గ్రామ ప్రజలకు వాక్యం చెబుతానని అందరికీ ధైర్యంగా చెప్పడం మరో విశేషం. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆ శాఖలో నష్టపోయిన కమ్మ, బీసీ ఉద్యోగులు, అధికారులు.. చివరకు ఆ కులాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఏజెన్సీలు టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంతోషపడ్డారు. ఎందుకంటే ఐదేళ్లు వారు ఆ శాఖలో తృతీయ పౌరులుగా మిగిలిపోయారు కాబట్టి.

కానీ పాపం టీడీపీ వచ్చిన తర్వాత కూడా, తమ పరిస్థితిలో మార్పు రాలేదని.. జగన్‌ను అమితంగా ప్రేమించే మతానికి చెందిన వారు, మంత్రి పక్కన చేరడమే దానికి కారణమని వాపోతున్నారు. ప్రధానంగా కమ్మ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలు, ఫ్యాక్టరీ యజమానులు తమను పిండి పిప్పి చేస్తున్న వైనంపై అసంతృప్తితో రగిలిపోతున్నారట.

మంత్రి పేషీపై ఇలాంటి చిల్లర చేష్టలు మీడియాలోకి ప్రముఖంగా రావడంతో పేషీ అప్రమత్తమయింది. నష్టనివారణపై చర్చల తర్వాత.. మంత్రి లోకేష్ వద్దకు వెళ్లి తమను మీడియా బెదిరిస్తోందని ఫిర్యాదు చేద్దామని తీర్మానించిందట. అయితే తమపై మీడియాలో కథనాలు వస్తున్న క్రమంలో.. సీఎంఓలో పనిచేసే ఓ పీఆర్‌ఓను మేనేజ్‌చేయడం ప్రారంభించినట్లు మంత్రి పేషీ వర్గాలు చెబుతున్నాయి.

ఆ ప్రకారంగా.. విపక్షంలో ఉండగా పార్టీ ఆఫీసులో పీఆర్వోగా పనిచేసి, ఇప్పుడు సీఎంఓలో పీఆర్వోగా చేరిన వ్యక్తి ద్వారా.. తమ శాఖపై మీడియాలో వచ్చిన కథనాలను సీఎం దృష్టికి వెళ్లకుండా, మేనేజ్ చేసే బాధ్యతను సదరు జూనియర్ అసిస్టెంట్ తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకోసం ఇంత శ్రమదానం చేస్తున్నందుకే.. సదరు జూనియర్ అసిస్టెంట్‌కు మంత్రిగారు మొత్తం పేషీని అప్పగించారన్నది జరుగుతున్న ప్రచారం!

సదరు పీఆర్వో.. టీడీపీ విపక్షంలో పార్టీ కార్యాలయంలో పనిచేస్తూనే, గుంటూరు వైసీపీ దళిత నేత పేరుతో ఆర్టికల్ రాస్తూ పట్టుబడ్డాడని, తర్వాత ఓ ఐఏఎస్‌ను ప్రసన్నం చేసుకుని సీఎంఓలో పీఆర్‌ఓగా అందరికంటే ముందే ఆర్డర్ తెచ్చుకున్నట్లు చెబుతున్నారు. నిజానికి అప్పటికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు పీఆర్వోలను కూడా అధికారికంగా నియమించకపోవడం, వారికి కాకుండా ఆ ఐఏఎస్ తన దగ్గర ఉన్న వారికి ఆర్డరు ఇప్పించడం వివాదమైన విషయం తెలిసిందే.

ఇప్పుడు ఆ పీఆర్వోనే సదరు తూర్పు గోదావరి జిల్లా మంత్రికి వ్యతిరేకంగా వచ్చే కథనాలను.. సీఎం- సంబంధిత అధికారుల వరకూ వెళ్లకుండా, మేనేజ్ చేస్తున్నారన్న ప్రచారం సదరు మంత్రి పేషీలో వినిపిస్తోంది. చివరకు సీఎంఓకు మంత్రికి వ్యతిరేకంగా వచ్చే మెయిల్స్‌ను కూడా డిలీట్ చేసేంత నెట్‌వర్క్ ఏర్పాటుచేసుకోవడం గొప్పనే! బహుశా... తమ మంత్రికి వ్యతిరేకంగా ఏమి రాసినా, అవి సీఎంఓ వరకూ అవి చేరవన్న ధీమాకు అసలు కారణం ఈ ధీమానే కావచ్చు!

ఇక సీఎంఓలో కొత్తగా చేరిన ఒక యువ ఐఏఎస్ దగ్గర పనిచేసే మరో 'చంటి' ఉద్యోగి సైతం.. సదరు మంత్రి గారి పేషీకి, నిరంతర 'శ్రమదానం' చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. సీఎంఓలో జరిగే విశేషాలతోపాటు, సదరు మంత్రిపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు.. తూ.గో.జిమంత్రిగారిపేషీకి చేరవేస్తున్నారన్న ప్రచారం కూడా లేకపోలేదు. అన్నట్లు..త్వరలో మంత్రివర్గ విస్తరణ జరగబోతోందని, లేచిపోయే వికెట్లలో సదరు తూ.గో.జి మంత్రి ఉన్నారన్న పుకార్లు మొదలైన తర్వాతనే, సీఎంఓపై ఈ తరహా స్పైయింగ్ మొదలయిందట. అదీ సంగతి!

# మహిళలు భయాన్ని వీడి ధైర్యంగా ముందడుగు వేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మూడో రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగనపల్లిలో నారా భువనేశ్వరి పర్యటించారు. నక్కలపల్లిలో దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు.

### పట్టు మహిళా రైతులతో భేటీ

నక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో సమావేశమైన నారా భువనేశ్వరి... మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా ముందడుగు వేస్తే సాధించలేనిది ఏం లేదన్నారు. నిజం గెలవాలి యాత్ర చేయడానికి నేను భయపడ్డాను. నిత్యం ప్రజా సేవలో ఉండే చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మేం చాలా బాధపడ్డాం. ఆ సమయంలో ప్రపంచంలోని తెలుగువారంతా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. టీడీపీ కుటుంబ సభ్యులు ముఖ్యంగా మహిళలు అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో నేను యాత్రను కొనసాగించాను. యాత్ర చేసేప్పుడు అన్ని వర్గాల ప్రజలను కలిసే అవకాశం, వారి కష్టసుఖాలను ప్రత్యక్షం చూసే అవకాశం నాకు కలిగింది. చంద్రబాబు మహిళల కోసం రూపొందించి అమలు చేసిన పథకాల గురించి వారు నాకు చెబుతుంటే ఆశ్చర్యపోయాను.

### ఎలీప్ ద్వారా మహిళలకు నాణ్యమైన శిక్షణ

౨హిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సీఎం చంద్రబాబు 32 ఏళ్ల క్రితం ఎలీప్ ను స్థాపించారు. దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లారు. ఇదే ఎలీప్ ను ఇప్పుడు మన కుప్పంలో ఏర్పాటు చేశాం. నేను కుప్పం నియోజకవర్గ మహిళలను కోరేది ఒక్కటే.

ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగండి. అలాగే చంద్రబాబు స్థాపించిన డ్వాక్రా ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరుకుంటున్నాను. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు లక్ష్యం. పేదలందరికి సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

## ఏఐ, డీప్ టెక్నాలజీకి
# కేంద్రంగా ఏపీ

**మొదటి పేజీ తరువాయి..**

మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి.





ఇదొక గేమ్ ఛేంజర్ అయింది.

ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధరకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

### అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

### అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ

భారతదేశానికి జనాభా గొప్ప వరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

### ఎనర్జీ రంగంలో ఏపీ ముందు

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

### ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025





ముఖ్యమంత్రి సహాయ నిధిలి చెక్కును అందజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోటీలో గంగూరి అజయ్ 33 ఓట్ల అధిక్యతతో గెలుపు





## ప్రతి పేదవాడి సొంతింటి కల
# నెరవేర్చటమే కూటమి లక్ష్యం

◆ అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు అదనంగా మరొక 50,000 అందిస్తున్నామన్న ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం:** ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిషత్ కార్యాలయం నందు మరియు కడియం మండల పరిషత్ కార్యాలయం నందు అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో ప్రజలను పూర్తిగా దగా చేసిందని, నియోజవర్గంలో ఉండే



ప్రజలకు చాలా దూర ప్రాంతాలలో స్థలాలు కేటాయించి, మోకాళ్ళ లోతు నీరు ఉండే ప్రాంతంలో స్థలాలు చూపించి ప్రజలను నట్టేట ముంచేసిందని ఎద్దేవా చేశారు.

గృహ నిర్మాణంలో ఎస్సీ ఎస్టీ, బీసీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు అదనంగా మరొక 50 వేల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని, ఏ విధమైన మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారుల ఖాతాకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రూరల్ మండలంలోని తొర్రేడు కాతేరు, కోలమూరు, పిడింగయ్యి గ్రామాలలో 129 మంది లబ్ధిదారులకు మరియు కడియం మండలంలోని కడియపు లంక, కడియం, జెగురుపాడు, ఎమ్మార్ పాలెం, దుళ్ళ, మురమండ, పొట్టిలంక, వీరవరం, దామిరెడ్డిపల్లి గ్రామాలలో 79 మంది లబ్ధిదారులకు వారి ఖాతాలకు సొమ్ములు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ప్రత్యేక అధికారి ఎన్.జ్యోతి, ఎం.పీ.డీ.వోలు డి.శ్రీనివాస్, కె.రమేష్ రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, మార్ని వాసుదేవ్, మార్గాని సత్యనారాయణ,బోడపాటి గోపీ, కురుకురు కిషోర్, ఆళ్ల ఆనందరావు, ముద్రగడ జెమ్మి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, నిమ్మలపూడి గోవిందు, పెన్నింటి ఏక బాబు, బొరుసు సుబ్రమణ్యం, బోప్పన్ నానాజీ, హౌసింగ్ ఏ.ఈ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జిల్లాలో మండుతున్న ఎండలు

◆ మరో ఐదు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎండల తీవ్రత పెరుగుతుంది. దీని ప్రభావంతో వడ గాలుల వీస్తున్నాయి. తెలంగాణలోని 15 జిల్లాలకు హైదరాబాద్ లోని వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, ఖమ్మం, కొమరంభీం, మంచిర్యాల, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణపేట్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ఇప్పటికే తెలం గాణ రాష్ట్రంలో గరిష్టంగా 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు దాటి పోతున్నాయి. నేటి నుంచి మరింతగా ఉష్ణోగ్ర తలు పెరగనున్నాయని చెప్పుకొచ్చారు. అలాగే, ఉత్తర తెలంగాణలోని పలు జిలాల్లో 45 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, ప్రజలు మధ్యా హ్నం సమయంలో బయటికి రావొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అవసరం అయితేనే తప్పా ఇంటి నుంచి బయటకు రావొద్ద న్నారు. బయటకు వెళ్ళిన ప్పుడు టోపీ, గొడుగులు లాంటివి ఉపయోగించాలని హెచ్చరించారు. కాగా, ఈ రోజు నుంచి మరో మూడు రోజుల పాటు మరింత ఎండ వేడిమి పెరిగే ఛాన్స్ ఉంది.. మరో ఐదు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొంటుందని హైదరాబా ద్ లోని వాతావరణ కేంద్రం చెప్పింది.



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తండ్రి దేబేంద్ర ప్రధాన్ మృతిపట్ల తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన ఎంపీ ఈటల రాజేందర్. భువనేశ్వర్లోని వారి నివాసంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈటల రాజేందర్‌తో పాటు అనురాగ్ ఠాగూర్, గిరివర్ధన్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి ఉన్నారు.

# ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోలు

◆ వచ్చే ఖరీఫ్ నాటికి RSKలకు ప్రత్యేక శిక్షణ

◆ పౌర సరఫరాల సంస్థ చైర్మన్, సభ్యులతో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం



**విజయవాడ:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో జరిగింది. మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.

అందరూ గర్వపడే విధంగా ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి RSKలకు ట్రైనింగ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అందుకుగాను 8,138 కోట్ల రూపాయలు నగదు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగింది.

ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడానికి దీపం-2 పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంలో తొలి ఉచిత సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు (మార్చి 31, 2025) వరకే గడువు ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు దీపం-2 పథకం ద్వారా 98 లక్షల మంది లబ్ధిదారులు మొదటి ఉచిత సిలిండర్‌ను పొందారని ఆయన వివరించారు.

సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయబడతాయి. నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చు.పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ అందించబడుతుంది. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్దిదారుల ఖాతాలో తిరిగి జమ అవుతుంది.ఈ పథకానికి సంబంధించిన ఏవైనా సమస్యలు, సమాచారం లోపం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని వివరించారు.

### ప్రైవేటు గోడౌన్‌ల వద్ద AI కెమెరాలు - గ్రీన్ హౌస్ గోడౌన్‌లుగా మార్పు

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, భద్రత మరియు నిర్వహణను సమర్థవంతంగా చేయడమే లక్ష్యంగా ప్రైవేటు గోడౌన్ వద్ద AI కెమెరాల ఏర్పాటు - గోడౌన్‌లో ఉన్న సరుకు నిల్వ, భద్రతను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించేందుకు ప్రతి గోడౌన్ వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం. అదేవిధంగా ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సాహం జరుగుతుందన్నారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా హాస్టల్స్‌కు లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తృణధాన్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.. త్వరలో చౌక ధర దుకాణాల నుంచి రాగి, కొర్రలు, సజ్జలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.. దీనిపై విధివిధానాలు త్వరలో ప్రకటిస్తామన్నారు.అదేవిధంగా తృణధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు, రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.



# లోకేష్‌ను కలిసి 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్

◆ విద్యార్థి ప్రతిభను అభినందించిన మంత్రి

**ఉండవల్లి, మహానాడు:** రాష్ట్రానికి చెందిన 11 ఏళ్ల టెక్ పిడుగు అఖిల్ ఆకెళ్ల శుక్రవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో తన తండ్రితో కలిసి మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. యూకేలో విద్యను అభ్యసిస్తున్న 11 ఏళ్ల అఖిల్.. చిన్న వయసులోనే టెక్నాలజీ రంగంలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నాడు. ఈ రంగంలో ఎన్నో మైలురాళ్లను సాధించాడు. మైక్రోసాఫ్ట్ ధ్రువీకరించిన అజ్యూర్, డేటా, సెక్యూరిటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఫౌండేషన్ కోర్సుల్లో సర్టిఫికేషన్లు పొందాడు.



యూకేలో నిర్వహించిన పలు టెక్ సమ్మిట్‌లలో పాల్గొన్నాడు. అమరావతిలో జరగనున్న సమాచార, సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు అఖిల్ ఆసక్తి చూపించడంతో త్వరలోనే కలుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అఖిల్‌ను కలుసుకున్నారు.

టెక్నాలజీలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్న అఖిల్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

## ఏఐసీసీ డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశానికి
# హాజరైన డిప్యూటీ సీఎం భట్టి

**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 8,9 తేదీల్లో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏఐసిసి కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, విధానాలు మరియు రాజకీయ నిర్ణయాలు రూపొందించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ కీలక పాత్ర పోషించనుంది. 15 మంది సభ్యులతో ఏప్రిల్ 9న ఏఐసీసీ ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు గత ఏడాది డిసెంబర్ లో కర్ణాటకలోని బెల గావిలో జరిగిన “నవ సత్యాగ్రహం” సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఉంటాయని ఎసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఇప్పటికే వెల్లడించారు. ఈ సమావేశాల్లో



కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని ఈనెల 24న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రెటరీ కేజీ వేణుగోపాల్ ప్రకటించారు.డ్రాఫ్టింగ్ కమిటీ మొదటి సమావేశం శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ అక్బర్ రోడ్ లోని ఏసిసి కార్యాలయంలో జరగ గా డిప్యూటీ సీఎం హాజరయ్యారు. కీలక కమిటీలో పార్టీ పట్ల నిబద్ధత, రాజకీయ నైపుణ్యం, అనుభవం, ఉన్నత విద్యావంతుడైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లుకు స్థానం కల్పించారు. ఏప్రిల్ 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది, ఆ తర్వాత పార్టీ రాజకీయ మ్యానిఫెస్టో, సంస్థాగత మార్పులు మరియు రాబోయే ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలను డ్రాఫ్టింగ్ కమిటీలో చర్చించనున్నారు.

2023లో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నాటి సీఎల్పీ నేతగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా కీలక పాత్ర పోషించారు.

జారండ్ 2024 శాసనసభ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించడంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు కీలక పాత్ర పోషించారు.

యూనైటెట్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులు, బీసీ సంఘాల నాయకులతో కలిసి మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




# దారుణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు రూ.600 కోట్లు!

◆ సీఎం సూచనల మేరకు అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యం

◆ 'సాస్కీ' కింద గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా అభివృద్ధి

◆ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**అమరావతి, మహానాడు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యంగా రూ.600 కోట్లతో రహదారులను అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు - ఇంకా మరమ్మతులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యం క్రమంలో తిరిగి మెరుగైన రహదారులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నామని చెప్పారు.



జిల్లా ప్రధాన రహదారులు(ఎండీఆర్), రాష్ట్ర హైవేలు (ఎస్‌హెచ్) పథకం కింద రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికే రూ. 861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దినట్టు తెలిపారు. ప్రస్తుతం గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను తిరిగి పునర్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలనే ప్రతిపాదనలు స్థానికంగా ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి పెద్ద ఎత్తున వస్తోందన్నారు. ఈ క్రమంలో సీ కేటగిరీ (దారుణంగా దెబ్బ తిన్న రోడ్లు) కింద ఈ రోడ్లను అభివృద్ధి చేసేందుకు రూ. 600 కోట్లు కేటాయించినట్టు మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 64 నియోజకవర్గాల్లో 86 పనులను చేపట్టి, రూ. 200 కోట్ల వ్యయంతో 536 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నా మన్నారు. రాష్ట్ర హైవేలకు సంబంధించి 99 నియోజకవర్గాల్లో 139 పనులను చేపట్టి, రూ. 400 కోట్ల వ్యయంతో 896.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మొత్తంగా 225 పనులను చేపట్టి, రూ. 600 కోట్ల వ్యయంతో 1432.41 కి.మీ మేర రోడ్లను అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సాస్కీ పథకంలో భాగంగా గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత 5 ఏళ్ల పాటు గుంతల - గోతుల రోడ్లతో ఇబ్బందులు పడ్డ రాష్ట్ర ప్రజలకు మెరుగైన రోడ్లను కల్పించాలనే మంచి సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. వచ్చే 5 ఏళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లను మెరుగ్గా తీర్చిదిద్ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శనివారం 29, మార్చి 2025 ॥

## కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది..
# న్యాయమే గెలుస్తుంది

- అనస్థిషియా డాక్టర్ సుధాకర్ ఇంటికెళ్లి కుటుంబాన్ని ఓదార్చిన హెూంమంత్రి
- కొడుకును కోల్పోవడం, సీబీఐ దర్యాప్తు ఆలస్యంపై భావోద్వేగానికి లోనైన తల్లి కావేరిబాయి
- కలవాలంటూ ఫోన్ చేయడంతో తనే స్వయంగా వెళ్లి పరామర్శించిన హెూంమంత్రి
- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని భరోసా
- వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు డాక్టర్ సుధాకర్ బలయ్యారన్న హెూంమంత్రి అనిత



**విశాఖపట్నం:** వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు బలైన అనస్థీషియా డాక్టర్ సుధాకర్ ఇంటికి హెూంమంత్రి అనిత స్వయంగా వెళ్లారు. తనను కలవాలనుకుంటున్నట్లు డాక్టర్ సుధాకర్ తల్లి కావేరి బాయి ఫోన్ చేసి హెూంమంత్రిని సమయం కోరారు. "నన్ను కలవడానికి మీరెందుకమ్మా నేనే వస్తా"నని చెప్పి హెూంమంత్రి అనిత శుక్రవారం స్వయంగా వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

తన బిడ్డను కోల్పోయిన నాటి పరిస్థితులను, నేటికీ సీబీఐ దర్యాప్తు పూర్తికాకపోవడం తలచుకుని కావేరిబాయి ఈ సందర్భంగా భావోద్వేగా నికి లోనయ్యారు. ధైర్యంగా ఉండాలని ఆలస్యమైనా న్యాయమే గెలుస్తుం దని హెూంమంత్రి అనిత ఆమెకు ధైర్యాన్నిచ్చారు. కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులని ఆమె ఓదార్చారు. డాక్టర్ సుధాకర్ బాబు తల్లి కావేరిబాయి తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలను ముఖ్యమంత్రిగారికి వివరించి తగు చర్యలు చేపడతామని హెూంమంత్రి అనిత భరోసానిచ్చారు.

కరోనా సమయంలో మాస్కుల వంటి కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎవరూ తమకు సహకరించడం లేదని తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో సుధాకర్‌ను వైసీపీ ప్రభుత్వం విధుల నుంచి సస్పెండ్ చేసింది. దీనిపై హైకోర్టులో కేసు నడిచింది. కోర్టు కూడా సీబీఐతో విచారణ జరిపించి ఆయనకు సంబంధించిన ఫిర్యాదు లపై నివేదిక సమీకరించింది. టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా అనిత రాసిన లేఖను సుమోటోగా తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఆ నాడు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

## భవిత కేంద్రాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ పరికరాలు అందిస్తాం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.



**రామచంద్రపురం:** సర్వ శిక్షా అభియాన్( ఎస్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లోని మానసిక దివ్యాంగ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించి తోడ్పాటు అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. శుక్రవారం రామచంద్రపురం లోని భవిత కేంద్రాన్ని మంత్రి సుభాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మానసిక విద్యార్థుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను భవిత విద్య ఉపాధ్యాయులు మోర్త బాబు, చామర్తి నాగమణి లను అడిగి తెలుసుకున్నారు.

మంత్రి సుభాష్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థుల కోసం త్వరలోనే సి ఎస్ ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ద్వారా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీకు అవసరమైన పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం రెండు ఆటోలు కొనుగోలు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. పుట్టుకతో ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత విద్యార్థులను పూర్తిగా సంరక్షిస్తామని మంత్రి సుభాష్ అన్నారు.

ఈ సందర్భంగా ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగే శ్వరీలు భవిత కేంద్రంలో చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు. రామచంద్రపురం నియోజవర్గంలో మండలానికి ఒకటి చొప్పున 3 భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రామచంద్రపురం మండలంలో 173 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులను(ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు) గుర్తించామని, వీరిలో 50 మంది భవిత కేంద్రంలో ఉన్నారని, మిగిలినవారు ఆయా స్కూళ్లలో ఉన్నారన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం మానవతా దృక్పథంతో సహకరించేందుకు ముందుకు వచ్చిన మంత్రి సుభాష్‌కు ఎంఈఓ లు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# మహా కుంభమేళ తరహాలో రజతోత్సవ సభ

- ముఖ్యమంత్రి చరిత్రలో వ్యాఖ్యలు నల్ల మరక
- శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్:** అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయి. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేలు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలి. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుంది.

కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో చెప్పారు. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుంది. మహా కుంభమేళ తరహాలో రజతోత్సవ సభ జరుగుతుంది. 25 వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించింది. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించాము. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాము. ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తాము. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపాము. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్య లపై కూడా సభలో నిరసన తెలిపాము. ఫీజు రియింబర్స్ మెంట్‌పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చింది. ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటిం చారు. ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయి.

ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయి. ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉంది అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుషపదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యకరంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చరిత్రలో వ్యాఖ్యలు నల్ల మరకగా ఉండిపోయింది.

## పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'..
# కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'

- కూల్చడం కాదు ... కట్టడం నేర్చుకోండి
- రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్:** పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల కొనుగోళ్లు.

పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్. ఇన్రా సజీవ సమాధి.

మూసీ, హైడ్రా పేరుతో మూటలు కదుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి!

హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు.

ఆఫీస్ లీజింగ్ కూడా అధః పాతాళానికి. 2025 జనవరి – మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం.

కూల్చడం కాదు ... కట్టడం నేర్చుకోండి. అబద్దాలు చెప్పడం కాదు. అభివృద్ధి చేయడం నేర్చుకోండి.



## రూ.259 కోట్లు అదనపు కేంద్రనిధులు
# కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- కేంద్ర ఆర్థిక మంత్రి, పలువురు ఇతర మంత్రులతో భేటీ



**అమరావతి:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తో శుక్రవారంనాడు సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమెకు ఈ విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్‌హెచ్ ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.ద కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని కోరారు.



## విద్యతోనే ఉన్నత
# శిఖరాలు సాధ్యం

- విద్యార్థులు కృషి,పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.

**కాజులూరు:** విద్యార్థులు కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు సాధించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు దాత, క్షత్రియ పరిషత్ సభ్యులు జంపన శ్రీనివాసరాజు సమకూర్చిన రూ. 3 లక్షలతో నూతనంగా నిర్మించిన భోజనశాల, సరస్వతీ దేవి విగ్రహాన్ని విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకుల సమక్షంలో మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, ఉత్తమ విద్యతో, ప్రణాళికలతో లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక విద్య విద్యార్థుల యొక్క భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం గొప్ప కలలను కని వాటి సాకారానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అత్యుత్తమ బోధన, మెరుగైన సౌకర్యాలు అందించేందుకు విశేష కృషి జరుగుతుందన్నారు.

రూ.3 లక్షలు వెచ్చించి విద్యార్థుల కోసం భోజన శాల నిర్మించిన క్షత్రియ పరిషత్ సభ్యులు జంపన శ్రీనివాసరాజును మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వానికి దాతల సహకారం తోడైతే విద్యారంగం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు.

అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ కు అనుకుని ఉన్న చెరువును ఆట స్థలంగా అభివృద్ధి చేయాలని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డేవిడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తులకు
# మార్కెట్ కల్పిస్తాం

- ఉన్న వెసులుబాటు వినియోగించుకోండి
- విడివికేలను సద్వినియోగం చేసుకోండి
- దళారుల వ్యవస్థపై ఉక్కుపాదం
- రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషా విజయభాస్కర్

**రంపచోడవరం:** ఏజెన్సీ ప్రాంతాల్లో రైతు పండించిన ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తామని, ఆ మేరకు రైతులు కూడా అధికారులకు సహకరించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషా విజయభాస్కర్ పిలుపునిచ్చారు. దళారుల వ్యవస్థ స్థానంలో ఏర్పాటుచేసిన విడివికేలను, పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరుగాలం కష్టించే రైతుల శ్రమను దోచుకునే దళారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.



అల్లూరి జిల్లా, రంపచోడవరం సమీకృత గిరిజన అభి వృద్ధి సంస్థ (ఐటిడిఏ) వద్ద రంపచోడవరం డివిజన్ పరిధిలో గల విడివికేల తో వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిర్యాల శిరీషా విజయభాస్కర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్ట సింహాచలం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మిర్యాల శిరీషా మాట్లాడుతూ.. గిరిజన కుటుంబాలు వారు పండించే పంటలు, వారు సేకరించే అటవీ ఫలసాయాలు జీడి పిక్కలు, కొండ చీపురు, చింత పండు, పసుపు పంటలను నేరుగా దళారులకు అమ్ముకొనుట వలన నష్టపోయే వారు. కానీ ఇప్పుడు ఏర్పాటు చేసుకున్న విడివికేల ద్వారా, రైతులు వారి పండించే పంటను, వారి సేకరించి ఉత్పత్తులను విలువ పెంచి బ్రాండింగ్ తో మార్కెటింగ్ సదుపాయం కల్పించుకోవడం వలన గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించుకొనుటకు ఈ వీడివికే లు ఉపయోగపడతాయని అన్నా రు.

రైతులు వారు పండించే లేదా సేకరించే ఉత్పత్తులు ధరలు ఎప్పటికప్పుడు ఫోన్ల ద్వారా రైతులకు వారం వారం సమాచారం తెలియజేయడం జరుగుతుంది. కావున రైతులు ఏ పంటకు ఏఏ ఉత్పత్తులకు ఏ రోజు ఎంత ధర ఉంటుందో తెలుసుకోవడం వలన, గిరిజన రైతులు దళారుల మోస పోకుండా ఉండడానికి ఈ వీడివికే లు ఉపయోగపడతాయని అన్నారు. రైతులందరూ వీడివికే ఉత్పత్తులను అమ్ముకొనుట ద్వారా అధిక ఆదాయం పొంది జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు.

# మోడరన్‌గా 'పశ్చిమ'!

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** పట్టణంలో పశ్చిమ నియోజకవర్గాన్ని మోడరన్ ప్రాంతంగా తయారుచేయటమే తన లక్ష్యమని ఇందులో భాగంగా ప్రజలకు మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు ప్రారంభమయిన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్, నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు కోసం అరండల్ పేట 4వ లైన్, పిచ్చుకల గుంట ప్రాంతాలను ఎమ్మెల్యే, కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ట్రాఫిక్ పెరుగుతున్న క్రమంలో రోడ్లను విస్తరించాల్సి ఉండటంతో ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుంది. చిరు వ్యాపా రస్తులు ఇబ్బంది పడకుండా వారిని వేరే ప్రాంతాలకు తరలించే విధంగా ఆలోచన చేయబోతున్నామని తెలిపారు.

అలాగే, విద్యార్థులు, ఉద్యోగులు ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న నైట్ ఫుడ్ కోర్ట్ అతి త్వరలో ఏర్పాటు చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాం. ఇందులో భాగంగా వారం రోజుల క్రితం బ్రాడీపేట 4వ లైన్ ను పరిశీలించాం. అయితే ఆశించిన స్థాయిలో సరిపోదు అన్న భావనతో అరండల్ పేట నాలుగో లైన్ ప్రాంతాలను పరిశీలించామని ఎమ్మెల్యే తెలిపారు. చిరు వ్యాపారస్తులకు ఈ ఫుడ్ కోర్ట్ లో లేదా వెండర్ జోన్ లో స్థానం కల్పించి ఉపాధి కల్పించేలా కృషి చేస్తామని ఆమె తెలిపారు.



ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్థానిక ప్రజలతో ఒక సమావేశం నిర్వహించి, వారి సలహాలు, సూచనల మేరకు ఈ విస్తరణ పనులు, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రిపాటి శ్రీనివాస్, కార్పొరేటర్ శ్రీవల్లి, కసుకుర్తి హనుమంతరావు, మునగా గణపతి, హుస్సేన్, శివ జ్యోతి, ఎన్డీయే కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా
# అభివృద్ధి చేసేందుకు కృషి

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**ప్రకాశం/కనిగిరి:** ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏప్రిల్ 2న మంత్రి లోకేష్, అనంత్ అంబానీ శంకుస్థాపన చేయనున్న రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ స్థాపన ఏర్పాట్లు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం నాడు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ కృషి చేస్తోంది. కనిగిరితో పాటు త్వరలో మార్కాపురం గిద్దలూరు లో రిలయన్స్ బయో గ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో కమీషన్ల కక్కుర్తితో జగన్ పరిశ్రమలు తరిమేసి యువతను ఉపాధి లేకుండా చేశారు. నేడు పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి ఉద్యో గాలు కల్పించేందుకు మంత్రి లోకేశ్ నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్ర యువత కోసం దావోస్ లో లోకేశ్ కాలినడకన పర్యటించారు. ఈ 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025



## టీడీపీ సెంట్రల్ ఆఫీసులో పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు

- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



మంగళగిరి, మహానాడు: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావుకి పుష్పాంజలి ఘటించి 43వ పార్టీ ఆవిర్భావ సభను ప్రారంభిస్తారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ 43 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాలపై నాయకులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.



## ఇఫ్తార్ విందుకు హాజరైన కేటీఆర్, పద్మారావు గౌడ్



సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజనలోని వారాసిగూడలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీ.ఆర్.ఎస్. వర్కింగ్ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.టీ.ఆర్. మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సర్వ మత సౌభాతృత్వాన్ని చాటుతాయని అన్నారు. ఇఫ్తార్ విందుకు హాజరు కావడం ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లిం లు పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ,రాసూరి సునీత, యువ నేత రామేశ్వర్ గౌడ్, నిర్వాహకులు బషీర్, అబ్దుల్, మునావర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అర్జున్ రెడ్డి

- ఘన స్వాగతం పలికిన మైనారిటీ సోదరులు
- బుచ్చిరెడ్డి పాలెం పెద్ద మసీదులో ఇమామ్, మౌజన్లకు రంజాన్ తోఫా కిట్ల పంపిణి చేసిన అర్జున్ రెడ్డి

కోవూరు: రంజాన్ అంటే శాంతి సహనాలకు ప్రతీకగా అభివర్ణించారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుమారులు అర్జున్ రెడ్డి. ఇఫ్తార్ విందులో



పాల్గొనేందుకు బుచ్చి పట్టణంలోని పెద్ద మసీదుకు విచ్చేసిన అర్జున్ రెడ్డి కి ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఉపవవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. అనంతరం మసీదు ఇమాము మరియు మౌజన్లకు రంజాన్ తోఫా కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు అర్జున్కి ఆశీర్వచనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మైనారిటి నాయకులు షబ్బీర్, మహబూబ్ బాషా, సందాని, కౌన్సిలర్ రహమాత్, ఫిరోజ్, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేయాలి

- కుటుంబ సాధికార సారధులను నియమించాలన్న ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం: ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేసేలా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ బాధ్యత తీసుకోవాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.

ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మన నియోజకవర్గంలో 57 వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని, సభ్యత్వలను బూత్ వారీగా విభజించి 264 బూతులకు బూతు వారీగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరికి కార్డు పంపిణీ జరిగేలా క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అలానే కుటుంబ సాధికార సాధులను నియమించాలని, ప్రతి 60 మంది ఓటర్లకు ఒక మహిళ ఒక పురుషుడు సాధికార సభ్యులుగా నియమించాలని



త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, గంగిన హనుమంతరావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, కురుకురు కిషోర్,దండమూడి ప్రసాద్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, మద్దా మణి, కొత్తపల్లి సత్యనారాయణ, ఉండవల్లి బంగార్రాజు, తాడేపల్లి నాగరాజు, ఐ.టి.డి.పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో కాకినాడ రిజిస్ట్రార్, సిబ్బంది!

- రూ.2.5లక్షలు స్వాధీనం

కాకినాడ, మహానాడు: కాకినాడలో అవినీతి నిరోధక శాఖ వలకు భారీ తిమింగలాలు చిక్కాయి. లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ కొవ్వూరి అనందరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, డాక్యుమెంట్ రైటర్ వి.జగదీష్ దొరికారు. ఇవి కాక అనధికారికంగా ఉన్న లక్షన్నర రూపాయలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.












## ఎన్వోసీ మంజూరుకు లంచం అడుగుతున్న సర్వేయర్ శ్రీనివాసరావు!

- గ్రీవెన్స్‌లో బాధితురాలు రజియా ఫిర్యాదు
- అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి

మంగళగిరి, మహానాడు: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన షేక్ రజియా శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బీపీఎస్ స్కీమ్ పెట్టిన ప్రతిసారి తాము అర్జీలు పెట్టుకున్నా అధికారులు వాటిని పక్కన పెడుతూ ఎన్వోసీ లెటర్ ఇవ్వకుండా లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. శ్రీనివాసరావు అనే సర్వేయర్ ఇప్పటికే అయిదు లక్షలకు పైగా డబ్బులు తీసుకుని కూడా లెటర్ ఇవ్వలేదని, ఈనెల 31తో బీపీఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున అధికారులు తమ సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆమె గ్రీవెన్స్ లో నేతలు మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చారు.

- ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం మండలం మల్లంపల్లి గ్రామంలో వాగు, కొండ భూములకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడంతో పశువుల మేతకు భూములు లేకుండా పోతున్నాయని.. వాటిని రద్దు చేసి పశువుల మేతకోసం భూములను వదలాలని తూమాటి పిచ్చయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి కాతేరు రోడ్డులో ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని.. విగ్రహాలు ధ్వంసం చేసిన వారిపై ఫిర్యాదు చేస్తే తమ కుటుంబాన్ని చంపేస్తామని వారు బెదిరిస్తున్నారని.. వారి నుండి తమ కుటుంబానికి ప్రాణ హాణి ఉందని.. దయ చేసి అధికారులు త్వరగా వారిపై చర్యలు తీసుకోవాలని వీరాస్వామి విజ్ఞప్తి చేశారు.
- విశాఖ జిల్లా, భీమునిపట్నం మండలానికి చెందిన వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి నుండి తనకు రావాల్సిన భూమిని అక్రమంగా మ్యూటేషన్ చేయించుకొని ఆన్ లైన్ చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.
- అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం మేకవారిపల్లె గ్రామానికి చెందిన పేరయ్యనాయుడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లి నుండి తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరుమీద ఆన్ లైన్ చేసి తన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
- నెట్ వర్కింగ్ ఆఫీసర్ రామంజనేయులు ఫైబర్ నెట్ ఆఫీసులో పనిచేస్తున్న తనను కావాలనే ఉద్యోగం నుండి తీయించారని.. తన అల్లుడికి ఉద్యోగం ఇచ్చుకునేందుకు అలాగే వైసీపీ సానుభూతిపరులను ఉద్యోగంలో ఉంచేం దుకు తనలాంటి చిన్నవారి ఉద్యోగాలను తొలగించి పొట్టగొడు తున్నారని.. దయ చేసి తనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి అభ్యర్థించింది.

## రోగులకు మంచి సేవలు అందించాలి

విజయవాడ, మహానాడు: రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎయిడ్స్, లెప్రసీ, టీవీ అధికారులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఐలాపురం హోటల్‌లో 27న జరిగింది. శిక్షణ కార్యక్రమానికి అన్ని జిల్లాల డీఎల్ ఏటీవోలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సిరి అవసరమైన డైరెక్షన్స్ ఇచ్చారు. ముఖ్యంగా చేసే ప్రతి పని కూడా కచ్చితంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ద్వారా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కి సకాలంలో పంపించాలని సూచించారు.

డీడీఎల్ఏటీవోలు అందరూ కూడా నెలలో కనీసం 10 రోజులకు తగ్గకుండా ఫీల్డ్ విజిల్స్ చేయవల సిందిగా ఆదేశించారు. ఐ సి టి సి లోను ఏ ఆర్ టి లోను పనిచేసే సిబ్బంది పనితీరును గుర్తించి సరైన అవగాహన కల్పించి రోగులకు మంచి సేవలు అందేలాగా చేయమని ఆదేశించారు. ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు కూడా వారి వారి పనిని బట్టి ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో స్కోర్ కార్డులో రాష్ట్రం 26వ నంబర్ నుండి ఏడో నంబరుకు రావడం సంతోషకరమైనప్పటికీ




నెక్స్ట్ టైం కి ప్రథమ స్థానానికి చేరేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ సరస్వతి దేవి మాట్లాడుతూ మందులు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నాయి.. వాటిని వారి సద్వినియోగ మయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా మీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద, డాక్టర్ ప్రసన్న, జాయింట్ డైరెక్టర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఫ్యామిలీ హెల్త్ ఇండియా వారి సహకారంతోనూ నాకో వారి ఆదేశాల మేరకు జరిపారు.

## ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో ప్రజలకు ఉచిత వైద్యం అందాల్సిందే...

- లేదన్న ఆస్పత్రుల వివరాలు ఇవ్వండి, చర్యలు తీసుకుంటాం
- ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి

విజయవాడ, మహానాడు: రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవకి సంబంధించి హాస్పటల్స్ సేవలు నిలిపివేస్తారని సోషల్ మీడియా వేదికగా చెప్తున్నారు.. జగన్ ప్రభుత్వంలో మూడు వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన అనంతరం వారికీ కొంత నిధులు విడుదల చేశారు. ఎంపానల్మెంట్ హాస్పటల్స్ సేవలు అందించమని ప్రకటన చేయటం సరైన నిర్ణయం కాదు.

కొన్ని హాస్పటల్స్ అయితే ఆరోగ్య శ్రీ వర్తించదని ఎమర్జెన్సీ కేసులు వస్తే చెప్తున్నారని ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు. ఆరోగ్య శ్రీలో అయితే కొంతమేర మాత్రమే డబ్బులు వస్తాయి మిగిలినవి డబ్బులు కట్టాల్సిందే అని హాస్పటల్ యాజ మాన్యం చెప్తున్నారు. టెస్ట్‌లు, స్కానింగ్‌లు పేరుతో పేద వారి నుంచి అనేక విధాలుగా కొన్ని హాస్పటల్స్ పిండుతున్నాయి. పేదలని ఆదుకునే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుంటే ఎంపానల్మెంట్ హాస్పటల్స్ మాత్రం బురద జల్లుతున్నాయని ఆయన విమర్శిం చారు. పేద వారికీ న్యాయం చేసే విధంగా ఆరోగ్య మంత్రి పనిచేస్తున్నారు. అందరికీ ఆరోగ్యం అనే సూత్రం తో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.

ఇన్సూరెన్స్ ద్వారా 2లక్షల 50వేల నుంచి 25లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవతో పేదలకు ఉచిత సేవలు అందిస్తామని తెలియచేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఎంపానల్మెంట్ ఉన్న హాస్పటల్స్ వైద్యం తీసుకోవడం పేద ప్రజల హక్కు. ఎవరైనా హాస్పటల్స్ ఇలా ఉచిత వైద్యం అందించం అని చెప్తే మాత్రం 104 ఎన్టీఆర్ ట్రస్ట్ కాల్ సెంటర్‌కి ఫిర్యాదులు అందించవచ్చు.. అలాంటి హాస్పటల్స్‌పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పేద వాడికి ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతోంది. ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా 2500 చికిత్సని ప్రజలకి ఉచితంగా అందించాలి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ లు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు.

## హోమియోపతి కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తా

- కళాశాలలో సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు

గుడివాడ: దేశంలోనే విశిష్టత కలిగిన డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలలోని సమస్యలను, విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ముందుగా



వసతుల లేమితో కళాశాలలో పిజి సీట్లు కోల్పోకుండా సహకరించిన ఎమ్మెల్యే రాముకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలి

- పార్లమెంట్ వద్ద రాహుల్‌ని కోరిన గిరిజన సంఘాల ప్రతినిధులు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ని కలిసి బంజారా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరాయి. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంఘాలు స్పష్టంగా తెలంగాణ రాష్ట్ర పరిస్థితులు వివరించాయి. బంజారా సమాజానికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఓటు వేసిన కమ్యూనిటీ ఏదైనా ఉంది అంటే అది బంజారా కమ్యూనిటీ అని వారు వివరించారు. కచ్చితంగా మేం సమాలోచన చేసి నిర్ణయం తీసుకొని బంజారా సమాజానికి న్యాయం చేస్తామని, బంజారా సమాజం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నదని వారికి న్యాయం చేయడం మా బాధ్యత అని రాహుల్ హామీ ఇచ్చినట్టు సంఘం ప్రతినిధులు మీడియాకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం.వెంకటేష్ చౌహన్, గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్. గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్పతి నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, గిరిజన శక్తి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ భరత్‌నాయక్, జాటోత్ ఉపేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి

- బ్రాహ్మణ చైతన్య వేదిక విజ్ఞప్తి

అమరావతి, మహానాడు: రాజమహేంద్రవరంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి పట్ల పోలీస్ శాఖ సమగ్ర విచారణ చేపట్టాలని, కుట్ర కోణం దాగుంటే దోషులు ఎంతటి వారైనా సరే శిక్షలు పడేలా కేసు నమోదు చేయాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ పోలీస్ శాఖను కోరారు. ఈ మేరకు ఆయన బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం శ్రీధర్ మాట్లాడారు.




ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లు బాధా తప్త హృదయంతో ఉపవాస దీక్షలు (లెంట్ డేస్) ఉన్న సమయంలో రాజమండ్రి బాప్టిస్ట్ చర్చికి చెందిన పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పదంగా మరణించడం పట్ల కుట్ర కోణం ఏమైనా దాగుందా అని రాష్ట్ర ప్రజలు, క్రిస్టియన్ సమాజం చర్చ జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపైన సమగ్ర విచారణ చేయమని ప్రకటన చేయడం మంచి పరిణామమన్నారు. అధికార దాహంతో రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే సమాజంలో, రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించేందుకు కోసం ఏమైనా ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారేమోనని అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025



# మాజీ మంత్రి రజినిపై మరో కేసు?



**అమరావతి, మహానాడు:** మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజినిపై పోలీసులకు మరో ఫిర్యాదు అందింది. గతంలో ఆమె అక్రమాలను ప్రశ్నించిందుకు తన ఇంటిపై దాడి చేశారని, తన కుటుంబాన్ని మాన సికంగా హింసించారని చిలకలూరిపేటకు చెందిన రావు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే స్టోన్?క్రషర్స్? యజమానిని బెదిరించి డబ్బు గుంజారనే ఆరోపణలతో రజిని, మరో నలుగురిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆ కేసులో రజిని ముందస్తు బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయించారు. గురువారం ఆ కేసు విచారణకు రాగా న్యాయస్థానం విచారణ ఏప్రిల్ 2కి వాయిదా వేసింది.

పల్నాడు జిల్లా యడ్లపాడు లోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్స్‌కు చెందిన నల్లపనేని చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈకేసు నమోదు చేశారు. తాజాగా ఆమెపై మరో ఫిర్యాదు వెళ్లడం చర్చనీయాంశమైంది. 2022 ఏప్రిల్?లో రజిని మనుషులు తన ఇంటిపైకి వచ్చి దాడి చేశారని, ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురిచేశారని సుబ్రహ్మణ్యం ఫిర్యాదు చేశారు. అప్పట్లోనే తాను ఫిర్యాదు చేయగా.. నామమాత్రంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. రజిని, ఆమె మరిది గోపిపై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు.



## ఏటీఎం విత్‌డ్రాపై 23 ఛార్జీ

ఏటీఎంలో లావాదేవీ ఇక భారం కానుంది. నెలవారీ ఉచిత పరిమితి దాటిన తర్వాత ఒక్కో లావాదేవీపై రూ.23 చొప్పున వసూలు చేసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు అనుమతిచ్చింది. మే 1 నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి.




గుంటూరు జిల్లా తెనాలిలో రంజాన్ తోఫా, పలు ఇఫ్తార్ విందులో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా నందివెలుగు గ్రామంలో ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల భర్తీ

**అమరావతి, మహానాడు:** ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్‌లను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ప్రకటించిన 47 ఏఎంసి ఛైర్మన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రభుత్వం ప్రకటించనుంది.

## వైసీపీ అప్పులే కాదు.. ‘చెత్త’నూ మిగిల్చి వెళ్ళిపోయింది...

◆ మంత్రి నారాయణ

**కాకినాడ, మహానాడు:** సీఎం ఆదేశాలు మేరకు జిల్లా అభివృద్ధిపై ఆదేశాల మేరకు చర్చించాం.. గత ప్రభుత్వం చేసిన అవకతవకలు వల్ల రెవెన్యూ సమస్యలు వస్తున్నాయి.. ప్రభుత్వం దృష్టికి వస్తున్న సమస్యలలో 80 శాతం రెవెన్యూ సమస్యలు ఉంటున్నాయని మంత్రి అన్నారు. సర్వేయర్లు ఉన్నచోట నుంచి బదిలీ చేసి పూర్తిస్థాయిలో రెవెన్యూ సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించాం.. గత ప్రభుత్వం అప్పులే కాకుండా చెత్తను కూడా భారీగా మిగిల్చి వెళ్ళిపోయిందని మంత్రి మండిపడ్డారు. కలెక్టరేట్ లో జిల్లా సమీక్షా




సమావేశం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, అధికారులు హాజరయ్యారు. సమావేశంలో నారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా చెత్తను పూర్తి స్థాయిలో తొలగించేలా చర్యలు చేపట్టాం. బలభద్రపురంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు విషయంపై స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడాను. ప్రతి నెలా ఎమ్మెల్యేలు అధికారులతో సమావేశం నిర్వహిస్తాం.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..


◆ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:** సత్తెనపల్లిలో శుక్రవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యుడి హెూదాలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఇళ్ళ స్థలాల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ కౌన్సిలర్ కుకుట్ల లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 11 వ సచివాలయ అధికారుల తీరు బాగోలేదని, ఇష్టా రాజ్యంగా సెలవులు పెడుతున్నారని ఆరోపించారు. స్వయంగా నన్ను కలవండి మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఆమెకు భరోసా ఇచ్చారు. సమావేశంలో జనసేన కౌన్సిలర్ సుమన్, టీడీపీ కౌన్సిలర్ సదనం సత్యవాణి, వైస్ చైర్మన్ కోటేశ్వర నాయక్, కో ఆప్షన్ మెంబర్ స్వాతి మాట్లాడారు. కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






కుప్పంలో ముస్లిం సోదరీమణులతో కలిసి ఇఫ్తార్ విందులో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.









కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం నక్కనపల్లిలో మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. అనంతరం పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానం గురించి అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టు మహిళా రైతులతో సమావేశమయ్యారు.

# ‘మన సినిమా ఫస్ట్ రీల్’కు పాఠకులు బుద్ధి చెప్పారు

తెలుగు సినిమాపై ఒక విఘాతంగా ఇటీవల వచ్చిన ‘మన సినిమా ఫస్ట్ రీల్’ పుస్తకం పూర్తిగా విఫలం అయిపోయింది. ఈ పుస్తకాన్ని తెలుగు పాఠకులు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఈ పుస్తకం ‘అమ్మకాలు బాగా లేవు’ అని తెలియవస్తోంది. విషయం, రచన తీరు ఈ రెండిటి పరంగానూ నాసిరకమైంది కాబట్టే తెలుగు పాఠకులు ఈ పుస్తకాన్ని స్వీకరించ లేదని మనం అర్థం చేసుకోవచ్చు.

### తెలుగు పాఠకులకు కృతజ్ఞత

అజ్ఞానం, అతి తెలివి, దురాలోచన, చాతకానితనం, సరైన చదువు లేకపోవడం వీటితో తెలుగు సినిమా చరిత్రను దెబ్బకొట్టే ఒక ధూర్త ప్రయత్నానికి ‘విజ్ఞులైన తెలుగు పాఠకులు’ తగిన రీతిలో బుద్ధి చెప్పారు. అందుకు తెలుగు పాఠకులకు కృతజ్ఞతబీ కృతజ్ఞతబీ కృతజ్ఞత. ఇలాంటి పుస్తకాన్ని తెలుగు పాఠకులే కాదు ఏ భాష పాఠకులూ చదవరు. తమిళ్ వంటి ఇతర భాషల్లో ఇలాంటి పుస్తకం వచ్చుంటే పెద్ద ఎత్తున నిరసనలు వచ్చి ఉండేవి, బహిరంగంగా రచయిత(కు) దుమ్ము దులిపేసేవారు.

### చెంపదెబ్బ


ఈ పుస్తకంలోని ‘విపరీత దోషాల్ని’, విదూషకత్వాన్ని, చరిత్ర వక్రీకరణను సోదాహరణంగా, సాధికారంగా నేను సోషల్ మీడిఆలో కొన్ని వ్యాసాల ద్వారా తెలియజేశాను. ‘ఏం రాస్తే ఏమిటిలే, ఎవరికి తెలుస్తుందిలే, ఎవరు నిలదీస్తారులే, ఏం రాసినా జనాలు నమ్మేస్తారులే, నిజాలు ఎవరికి తెలుస్తాయిలే’ అన్న ధోరణిలో తెలుగువాళ్లను తక్కువగా అంచనా వేసి చెయ్యబడిన ఒక ప్రయత్నానికి తెలుగువాళ్లు కొట్టిన ‘చెంప దెబ్బ’ మన సినిమా ఫస్ట్ రీల్ పుస్తకం వైఫల్యం.పైడిపాల, మరి కొందరు రచయితలు సినిమా విషయంగా రాసిన పరిశీలనాత్మక, పరిశోధనాత్మక, వివరణాత్మక పుస్తకాలు తెలుగులో విజయవంతం అయ్యాయిబీ పాఠకుల మెప్పును పొందాయి. కానీ రెంటాల జయదేవ రాసిన మన సినిమా ఫస్ట్ రీల్ ఘోరంగా విఫలం అయింది. దీన్నిబట్టి ఈ పుస్తకంలోని విషయం ఏ మేరకు చెత్తో మనం తెలుసుకోవచ్చు. ఇంతవరకూ తెలుగులో వచ్చిన ఈ తరహా పుస్తకాల్లో ఇంతలా విఫలమైంది మరొకటి లేదేమో?


### క్షేత్ర వాస్తవం

అడిగి, అడిగి లేదా దేవురించి, దేవురించి అభిప్రాయాలను తెచ్చుకున్నంత మాత్రాన, పెద్ద స్థాయిలో ప్రమోషన్స్ చేసుకున్నంత మాత్రాన, యూ ట్యూబ్ చానళ్ల యాంకర్ల కాళ్లు పట్టుకున్నంత మాత్రాన అబద్ధాలు, చవకబారుతనం, విదూషకత్వం, చరిత్ర వక్రీకరణ తెలుగు పాఠకుల అమోదాన్ని, ఆదరణను పొందవు అన్న క్షేత్ర వాస్తవం ఈ పుస్తకం విఫలం అవడం ద్వారా తేటతెల్లంగా తెలియవస్తోంది.

### పాఠం

తెలుగు పాఠకుల్ని, తెలుగు సినిమా పెద్దల్ని, ప్రముఖుల్ని, అభిమానుల్ని అసత్యాలతో, తప్పులతో, చవకబారుతనంతో మోసం చేసే ఈ గర్హనీయమైన పుస్తకం తెలుగు పాఠక క్షేత్రంలో విఫలం అవడం ఒక సరైన పరిణామంబీ ఒక హర్షనీయమైన పరిణామం. ఇదిగో ఈ పరిణామంవల్ల భవిష్యత్తులో ఇలాంటి ప్రయత్నాలు



జరగకుండా ఉంటాయి. ఈ పుస్తకాన్ని తిరస్కరించి తెలుగు పాఠకులు అసత్యాలను వ్యాపింపజేసే చవకబారు రచయితలకు సరైన పాఠం నేర్పారు.

### పొంచి ఉన్న అపాయం

రానున్న రోజుల్లో ఏ పైరవీలవల్లో, ఏ వికృత ప్రయత్నాలవల్లో ఈ పుస్తకానికి ప్రభుత్వ లేదా ఏ ఇతర పురస్కారాలో వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఈ పుస్తకానికి ఏ పురస్కారం వచ్చినా అది తెలుగు ప్రజల్ని, చరిత్రను, సినిమాను అవమానించడమే అవుతుంది. ఈ పుస్తకానికి ఏదైనా పురస్కారం అంటూ ఇస్తే అది ఏ సంస్థకైనా అవమానమేబీ అది పురస్కార నిర్ణేతలను ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెడుతుంది.

### ఎమెస్కో వారికి వినతి

ప్రజా క్షేత్రంలో విఫలమై పెద్దగా అమ్మకాలు లేని మన సినిమా ఫస్ట్ రీల్ పుస్తకాన్ని గ్రంథాలయాలకు అంటగట్టే ప్రయత్నం చెయ్యవద్దని ప్రచురణ కర్తలైన ఎమెస్కో వారికి బహిరంగ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పుస్తకం గ్రంథాలయాలకు వెళితే అందులోని అసత్యాలు, వక్రీకరణ, దోషాలు, చవకబారుతనం భవిష్యత్తులో ఏ కొందరినైనా ప్రభావితం చేసే అవకాశం లేదా అపాయం ఉంది. కనుక ఎమెస్కో వారు ఈ పుస్తకం విషయంలో బాధ్యతా యుతంగానూ, విజ్ఞతతోనూ వ్యవహరించాలి. ఒక నాణ్యమైన ప్రచురణ సంస్థ ఎమెస్కో తన స్థాయికి తగ్గట్టు ఈ పుస్తకాన్ని తక్షణమే అన్ని రకాలుగానూ ఉపసంహరించుకోవాలి. అందువల్ల హితమూ జరుగుతుంది, వారికున్న మంచి పేరూ నిలబడుతుంది.

### అప్రమత్తంగా ఉండాలి


ఈ పుస్తక రచయిత రెంటాల జయదేవ తాను చేసిన తప్పులకు, (తెలుగు సినిమా రంగంలోని అందరిదీ అజ్ఞానం, తప్పుడుతనం అని అనడంతో సహా)

తన తీరుకు నొచ్చుకుని స్వచ్ఛందంగా తెలుగు పాఠకలోకానికి, తెలుగు సినిమా రంగానికి ఇప్పుడైనా క్షమాపణలు చెప్పి తన తప్పుల్ని దిద్దుకోవాలి. అలా చెయ్యని పక్షంలో అతడికి భవిష్యత్తు ఉండదు. ఈ పుస్తకంలోని తప్పుల, వక్రీకరణల, అసత్యాల విషయంగా ఇంతవరకూ ఎంత మాత్రమూ ‘కదలక పోవడం’ రచయితగా రెంటాల జయదేవ బాధ్యతా రాహిత్యమేబీ నిర్లక్ష్యమేబీ ఇంకోటేదైనా కూడా కావచ్చు. కనుక ఆయన విషయంలో తెలుగు పాఠకులమైన మనం ఇకపై అప్రమత్తంగా ఉండాలి.

### మరోసారి విజ్ఞప్తి

ఈ పుస్తకంలోని విషయం ‘సరైంది కాదు’ కాబట్టి తెలుగు సినిమా ప్రముఖులు, పెద్దలు, రచయితలు, జర్నలిస్టులు ఈ పుస్తకాన్ని ఏ విషయంగానూ, ఎంత మాత్రమూ పరిగణనలోకి తీసుకోకపోవడం చారిత్రికంగా అత్యవసరం. ‘ఈ పుస్తకం ఎంత మాత్రమూ పరిగణననీయం కాదు’ అన్న సత్యాన్ని గుర్తించవలసిందిగా తెలుగు సినిమా పరిశ్రమకు, తెలుగు ఫిలిమ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు నేను మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పుస్తకంవల్ల తెలుగు సినిమా చరిత్రకు ఏ హాని జరగకూడదుబీ ఇతర భాషల ముందు తెలుగు సినిమా పరువు, మర్యాదలు దెబ్బతినకూడదు.

- రోచిష్మాన్
9444012279



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025 ||











# రంజాన్ వేళ..

## పేద ముస్లీం మైనార్టీ సోదరుడి నివాసంలో మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు

- **ఆ సోదరుడి నివాసంలో మంత్రి ఇఫ్తార్ విందు**
- **ఆకస్మికంగా సందర్శన... కుటుంబ సభ్యుల్లో వెల్లువిరిసిన ఆనందరం**
- **అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి**
- **ఇంటిని పరిశీలించి, యోగక్షేమాలపై ఆరా!**
- **కుటుంబ బాధ్యత తీసుకుంటానని, ఇల్లు నిర్మించి ఇస్తానని లోకేష్ హామీ**

**మంగళగిరి, మహానాడు:**

పవిత్ర రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలోని పేద ముస్లిం మైనార్టీ సోదరుడు షేక్ షహెన్షా నివాసాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా సందర్శించారు. షహెన్షా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా షహెన్షా నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్ వుధూ(కాళ్లు, చేతులు కడుక్కోవడం) నిర్వహించి ముస్లింల సంప్రదాయ కుఫీ టోపీ ధరించారు. అనంతరం ఆ ముస్లిం సోదరుడితో పాటు కుటుంబ సభ్యులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

### కుటుంబ సభ్యుల యోగక్షేమాలపై ఆరా!

ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్షా నివసిస్తున్న ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. షెహెన్షా తల్లిదండ్రులు షేక్ జమాలుద్దీన్, రెహ్మతున్నీసాలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏం పనిచేస్తారని జమాలుద్దీన్ ను మంత్రి ప్రశ్నించగా తాను టైలర్ నని, 50 ఏళ్లుగా టైలరింగ్ వృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించానని, ఇప్పుడు తన వయసు 70 ఏళ్లు పైబడటంతో ఆరోగ్యం సహకరించక ఇంటివద్దనే ఉంటున్నానని బదులిచ్చారు.

కూటమి ప్రభుత్వం సకాలంలో అందించే రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ తో ఎంతో భరోసా లభిస్తోందని చెప్పారు. పెన్షన్ ఒకటో తేదీనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా కూటమి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ ను రూ.4వేలు అందిస్తోందని మంత్రి చెప్పారు. ఎంతమంది సంతానం అని మంత్రి ప్రశ్నించగా.. తనకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడని బదులిచ్చారు. అందరికీ వివాహాలు పూర్తయి, మనవళ్లు, మనవరాళ్లు ఉన్నారని బదులిచ్చారు. తన నలుగురు కుమార్తెలు మంగళగిరి పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటారని, ఇద్దరు కుమార్తెలు గుంటూరులో నివసిస్తారని బదులిచ్చారు. కుమారుడు షహెన్షా కష్టపడి పనిచేస్తాడని, అతనికి ముగ్గురు కుమార్తెలని బదులిచ్చారు.

### ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం

జమాలుద్దీన్ మనవళ్లు, మనవరాళ్లను ఏం చదువుతున్నారని మంత్రి వాకబు చేశారు. తాము దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నామని బదులిచ్చారు. ఇష్టమైన సబ్జెక్ట్ ఏంటని ప్రశ్నిచంగా.. ఇంగ్లీష్ అని బదులిచ్చారు. అందరూ గర్వపడేవిధంగా చదవాలని మంత్రి వారిని ప్రోత్సహించారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని జమాలుద్దీన్ బదులివ్వగా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని, పిల్లలను బాగా చదివించాలని, కనీసం 12వ తరగతి వరకు చదివిస్తే.. వృత్తి విద్య శిక్షణ ద్వారా హెల్త్ కేర్, పర్యాటక రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఇంటర్ విద్య కరిక్యులమ్ లోనూ అనేక మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1గా తీర్చిదిద్దుతామని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ వాటర్ పనులు మే నెల నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

### ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ

షహెన్షా నివసిస్తున్న ఇంటిని మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. సెంటు స్థలంలో ఇప్పుడుంటున్న రేకుల ఇంటిని తన తండ్రి నిర్మించి ఇచ్చారని, ఇరుకుగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని జమాలుద్దీన్ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ.. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన ఇల్లు నిర్మించి ఇస్తానని, దిగులుపడవద్దని హామీ ఇచ్చారు. పిల్లలను బాగా చదివించాలని, ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ధాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని, ఈ మాసంలో ముస్లీం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారన్నారు.

తాను పుట్టిపెరిగింది హైదరాబాద్ లోనని, హలీమ్ ను ఇష్టంగా తింటామని చెప్పారు. తమ ఇంటిని సందర్శించి.. మంత్రి నారా లోకేష్ ఇఫ్తార్ విందు స్వీకరించడంపై షహెన్షా, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ షహెన్షా కుటుంబానికి పవిత్ర ఖురాన్ గ్రంథంతో పాటు రంజాన్ బహుమతిని అందజేశారు.











జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025 ||

# కమిషనర్ దృష్టికి నగర సమస్యలు

**గుంటూరు, మహానాడు:** భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు గుంటూరు నగరపాల సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు నగర సమస్యలపై ఒక వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, నేరెళ్ల మాధవరావు, చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈదర శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శుడు వై.వి.సుబ్బారావు, చరకా కుమార్ గౌడ్, సురేష్ జైన్, బజరంగ్ రామకృష్ణ మందడపు సురేష్, నాగేశ్వరరావు, మద్రివాడ శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.






## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం


**గుంటూరు, మహానాడు:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో టిడిపి నాయకుడు "తిరివీది హరికృష్ణ" అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టి-20 నాక్ అవుట్ టోర్నమెంట్ సీజన్ - 2 ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ రాజా,కొండబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## "కోనోకార్పస్" నిషేధంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ శుభపరిణామం

- అసెంబ్లీ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు

**అమరావతి, మహానాడు:** మానవాళికి ముప్పు తెచ్చే కోనోకార్పస్ మొక్కల పెంపకం నిషేధం అవసరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. చాలాకాలం ప్రయత్నం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ కోనో కార్పస్ చెట్టుకు సంబంధించి ముప్పును గమనించి అసెంబ్లీ హాల్లో చర్చించడం అభినందనీయమని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్పీకర్ వెంటనే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్లను త్వరితగతిన నిర్మూలించే విధంగా చర్యలకు ఆదేశించడం అభినందనీయమని పవన్ పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసన వ్యవస్థ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ వ్యవస్థకు ఈ మొక్కలు అనుగుణంగా లేనందున, స్వదేశీ చెట్లకు బదులుగా వీటిని నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని వృక్షశాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నారని గుర్తు చేశారు. కోనోకార్పస్ చెట్లు మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారని, ఇవి శ్వాసకోశ సమస్యలు, అలర్జీలకు కారణమవుతాయని వివరించారు.

పాకిస్తాన్‌లోని కరాచీలో ఈ చెట్ల వల్ల ఆస్తమా రోగుల సంఖ్య పెరిగినట్టు పరిశోధనలు వెల్లడించాయన్నారు. కరాచీ యూనివర్సిటీ అధ్యయనాల ప్రకారం ఈ చెట్ల వల్ల గాలి నాణ్యత దెబ్బతిని, ఆస్తమా కేసులు పెరిగాయని నిర్ధారించినట్టు తెలిపారు. ఈ అనుభవాల ఆధారంగా కొన్ని దేశాలు వీటి పెంపకాన్ని నిషేధించాయని పవన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## సీఎస్‌తో నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం భేటీ

**విజయవాడ, మహానాడు:** రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ముఖ్యంగా ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి



బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్లకు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని దానిలో భాగంగా సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సీఎస్ వివరించారు.

ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టీపీసీ, ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారి చేతుల మీదగా శంకుస్థాపన చేశారని, బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అండ్ ఎలక్ట్రోలైజర్ తయారీ, ఏపీ జెన్కో సొంతంగా, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పీసీతో జేవీ ద్వారా 6,000 మెగావాట్ల సామర్థ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సీఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు.

ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది.

అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు) కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది.

ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృథ్వీతేజ్, సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు, సిఎండి సిపిడిసిఎల్ ఎకెవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్షు భరద్వాజ్,శిరీష్ సాంఖే సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ, రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో వేధింపులే... కూటమిలోనూ వేధింపులే!

- హౌసింగ్ అధికారులు, పాలకులు కుమ్మక్కు
- ఆర్థికంగా చితికిపోతున్న కాంట్రాక్టులు
- ఓ హౌసింగ్ కాంట్రాక్టుకు పెరిగిన అధికారుల వేధింపులు
- కాంట్రాక్టర్ల సొమ్ములు బొక్కేసిన అధికారులు, కార్పొరేటర్లు
- న్యాయం కోసం లోకాయుక్త దరికి...
- బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ వెల్లడి

**విజయవాడ, మహానాడు:** బీజేపీ హౌసింగ్ కాంట్రాక్టర్‌కు గత ప్రభుత్వంలో వేధింపులే... ప్రస్తుత ప్రభుత్వంలోనూ వేధింపులే మిగులుతున్నాయి. పార్టీ కార్యకర్తను రక్షించుకునేందుకు న్యాయపరంగా అన్ని పోరాటాలు చేస్తాం... హౌసింగ్ అధికారులు తీరు మార్చుకోవాలి. గత ప్రభుత్వంలో పాలకుల మాటలు విని బీజేపీకి చెందిన హౌసింగ్ కాంట్రాక్టర్ను తీవ్రంగా వేధించి నాలుగు కోట్ల మేర నష్టపరిచారు.. అయితే, ప్రభుత్వం మారినా అధికారుల తీరులో మార్పు రాలేదని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు.



హౌసింగ్ సీఐడీ విజిలెన్స్ ఎంక్వయిరీలో 108 కోట్లు అవినీతి జరిగిందని అధికారులు సాక్షికంగా తేల్చారు. మూలల్లో దర్యాప్తు చేస్తే జిల్లాలో అవినీతి 600 కోట్లకు పైగా ఉంటుంది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ మరోమారు విచారణకు ఆదేశించారు. అయినప్పటికీ హౌసింగ్ అధికారులు తమను ప్రస్తుత పాలకులు, అధికార పార్టీ యంత్రాంగం కాపాడుతుందని ధీమాతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని రమేష్ విమర్శించారు.

బీజేపీకి చెందిన ఒక కాంట్రాక్టర్‌కు నెల్లూరు సిటీ పరిధిలో గత మూడేళ్ళ 2022 నుండి కోటి 70 లక్షలకు పైగా చేసిన పనికి ప్రభుత్వం నుండి వచ్చిన బిల్లులు లబ్ధిదారుల అకౌంట్లో ఉండి పోయాయి. అయితే, ఆ డబ్బులను కార్పొరేటర్లుగా ఉన్న కొంతమంది వసూలు చేసుకున్నారు. బీజేపీ కాంట్రాక్టర్ నిర్మించిన గృహాలను వారే నిర్మించినట్టు బిల్లులను అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి బొక్కేశారు.

కూటమి ప్రభుత్వంలో బీజేపీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని మొదట్లో ఆశ ఉండేది. అధికార పార్టీ ఏకపక్ష ధోరణి వల్ల హౌసింగ్ శాఖలో న్యాయం జరగకపోగా అన్యాయమై ఎక్కువగా జరుగుతోందని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.

హౌసింగ్ అధికారులు పోలీస్ కేసులు పెట్టి బీజేపీ కాంట్రాక్టర్‌ను ఆర్థికంగా కోలుకోలేని విధంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఇబ్బంది పెడితే ఇక చూస్తూ ఊరుకునేది లేదని రమేష్ హెచ్చరించారు. హౌసింగ్ అధికారులు, పాలకులు బీజేపీలో ఒకరిద్దరితో సంబంధాలు కొనసాగిస్తూ మాకు ఎదురులేదని విర్ర వీగుతున్నారు. పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకున్న కార్యకర్తకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ మౌనంగా ఉండే ఓపిక నశించిపోయింది... అన్ని విధాల న్యాయపోరాటం చేస్తాం. అంతిమంగా లోకాయుక్త ద్వారా న్యాయం లభించే వరకు న్యాయ పోరాటాన్ని వెంటనే ప్రారంభిస్తున్నామని రమేష్ హెచ్చరించారు.

# లేపాక్షి ఉద్యోగులకు ప్రత్యేక పారితోషికం పునరుద్ధరణ!

- 2024-25లో రూ.5.50 కోట్ల లాభాల ఆర్జన
- ఉద్యోగులకు ప్రోత్సహమందిస్తూ ఇన్సెంటీవ్ లు మంజూరు
- కరోనా పేరుతో ఇన్సెంటీవ్ లు నిలిపేసిన జగన్ ప్రభుత్వం
- రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత వెల్లడి
- మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు

**అమరావతి, మహానాడు:** లేపాక్షి ఉద్యోగులకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత గుడ్ న్యూస్ తెలిపారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. లేపాక్షి షోరూమ్ ల ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లు ఇస్తుండడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, కరోనా పేరుతో గత జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లను అయిదేళ్ల నుంచి నిలిపేసింది.

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడంతో, లేపాక్షి ఉద్యోగులకు ఇన్సెంటీవ్ లను పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో 97 లేపాక్షి షోరూమ్ లున్నాయి. ఆయా షోరూమ్ ల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకూ హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాల ద్వారా రూ.5.50 కోట్ల మేర లాభాలు ఆర్జించినట్లు మంత్రి సవిత శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.



### రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు

లేపాక్షి ద్వారా హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెరిగేలా, ఉద్యోగులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేలా ఇన్సింటీవ్ లు అందజేయాలని నిర్ణయించినట్టు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగులకు రూ.32.42 లక్షల మేర ఇన్సింటీవ్ లు అందజేస్తున్నామన్నారు. శాశ్వత ఉద్యోగులకు మూల వేతనంలో 2/3 మేర ఇన్సెంటీవ్ మంజూరు చేశామన్నారు. లేపాక్షి షో రూమ్ ల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.15 వేలు చొప్పున, రోజువారీ వేతనం తీసుకునే ఉద్యోగులకు రూ.4 వేల చొప్పున ఇన్సెంటీవ్‌లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. లేపాక్షి ఉద్యోగులు ఉత్సాహంతో పనిచేసి, హ్యాండీ క్రాఫ్ట్ అమ్మకాలు మరింత పెంచడానికి ఇన్సెంటీవ్ లు దోహదపడతాయని మంత్రి సవిత వెల్లడించారు.

### ఆకర్షణీయంగా షోరూమ్ ల అభివృద్ధి

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న లేపాక్షి షో రూమ్ లను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ఉట్టిపట్టేలా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న లేపాక్షి షోరూమ్ లకు మరమ్మతులు చేపట్టి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో నిర్మాణాలు చేపట్టనున్నారు. షో రూమ్ ల బయట, లోపల కూడా మరమ్మతులు చేపట్టనున్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూమ్ లను రూపొందించడం ద్వారా వివిధ కళా రూపాల అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని మంత్రి సవిత వెల్లడించారు.

### మంత్రి సవితకు ఉద్యోగుల ధన్యవాదాలు

అయిదేళ్ల తరవాత ఇన్సెంటీవ్ లు పునరుద్ధరించడంపై లేపాక్షి ఉద్యోగులు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. శుక్రవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితను కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా హ్యాండీ క్రాఫ్ట్ ఉత్పత్తుల అమ్మకాలు పెంచి, హస్త కళాకారులకు అండగా నిలవాలని లేపాక్షి ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 29, మార్చి 2025



## ఉగాది రోజున 'ఆదిత్య 369' రీ-రిలీజ్ ఫంక్షన్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' 4K డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో ఏప్రిల్ 4న రీ రిలీజ్ కానుంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమా రీ-రిలీజ్ సందర్భంగా మార్చి 30, ఉగాది రోజున నందమూరి బాలకృష్ణ తో సహా చిత్రంలోని నటీ నటులు, సాంకేతిక నిపుణులతో హైదరాబాద్ లో రీ- రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్. ఈ సందర్బంగా శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ "నందమూరి బాలకృష్ణ రెండు విభిన్న పాత్రల్లో అలరించి, మా సంస్థకి భారీ విజయాన్ని, చిరస్మరణీయ గుర్తింపుని అందించిన "ఆదిత్య 369" చిత్రాన్ని ఏప్రిల్ 4న రీ-రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆ సంతోషాన్ని పంచుకోవడానికి మా నటీనటులు, సాంకేతిక నిపుణులు, మీడియా సమక్షంలో ఈ ఉగాదికి రీ-రిలీజ్ ఫంక్షన్ ఏర్పాటు చేశాము. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. చక్కని థియేటర్లు కూడా లభించడంతో వైభవంగా రీ-రిలీజ్ చేస్తున్నాం" అన్నారు.





## 'రాబిన్‌హుడ్'కి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్

హీరో నితిన్ సమ్మర్ క్లీన్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. మార్చి 28న విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రిలీజ్ అయిన మా రాబిన్ హుడ్ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేము రెండు థియేటర్స్ ని విజిట్ చేశాము. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నితిన్ పెర్ఫార్మెన్స్ తో పాటు వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ ని హిలేరియస్ గా ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే క్లైమాక్స్ లో వచ్చే ఎమోషన్, ట్విస్ట్ ల గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది. సినిమాని చిన్నపిల్లలు కూడా చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వార్నర్ క్యామియోకి కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆయన ఎంట్రీకి థియేటర్ అదిరిపోయింది. ఇది ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా.

ఈ ఉగాదికి చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ అవుతుంది. అందరూ థియేటర్స్ కి వెళ్లి సినిమా చూడండి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు'అన్నారు.



## 22 ఏళ్ల నటప్రస్థానం పూర్తిచేసుకున్న ఐకాన్ స్టార్

విసుగును వీడి..విజయం కోరి.. విరామం ఎరుగక పనిచేయలోయ్.. అసాధ్యమనేది అసలే లేదని, చరిత్ర నేర్పెను పవిత్ర పాఠం అన్న కవి మాటలు లక్ష్యం దిశగా పయనం సాగించే ప్రతి వ్యక్తి విషయంలో అక్షర సత్యాలు. విజయమనేది ఏ ఒక్కర్ని రాత్రికి రాత్రే వరించదు. తన బలము, బలహీనతలను బేరిజు వేసుకుని, జయపజయాలను సమానంగా స్వీకరిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదలతో శ్రమించే వ్యక్తులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆత్మవిశ్వాసంతో, సంకల్పంతో సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపిస్తారు. సరిగ్గా పైన చెప్పిన విషయాలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అక్షర సత్యాలు. ఈ రోజు ఆయనకు ఐకాన్‌స్టార్ అనే కిరీటం, ప్రపంచస్థాయి గుర్తింపు, ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు.. ఇవన్నీ రాత్రికి రాత్రే వరించలేదు.. దీని వెనుక 22 ఏళ్ల పట్టుదల, ఆత్మవిశ్వాసం, అనుకున్నది సాధించాలనే తపన అతన్ని కార్యోన్ముఖుడిని చేసింది. 'గంగోత్రి' సమయంలో ఆయన ఓ సాధారణ హీరో.. ఇప్పుడు ప్రపంచ స్థాయి గుర్తింపు, భారతదేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న హీరోల్లో ఒకరిగా నిలిచాడు. 'పుష్ప-2- చిత్రంతో భారతదేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన తొలిచిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పి విజయపథంలో దూసుకెళ్లిన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తొలిచిత్రం 'గంగోత్రి' విడుదలై నేటికి 22 ఏళ్లు... అంటే నటుడిగా ఐకాన్‌స్టార్ 22 ఏళ్లు పూర్తిచేసుకున్నాడు. గంగోత్రి సినిమాతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన అల్లు అర్జున్, తనపై వచ్చిన విమర్శలను సవాల్‌గా తీసుకున్నాడు.. మలిచిత్రం 'ఆర్య'లో తన మేకోవర్‌తో అందర్ని ఆశ్చర్యపరిచాడు. ఆ చిత్రంలో వన్‌సైడ్ లవర్ ఆర్యగా ఆయన నటనకు వచ్చిన ప్రశంసలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ చిత్రమే ఆయన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ నిలిచింది. ఇక సినిమా సినిమాకు ఇంతింతయు, నటుడింతయి అన్న చందాన తన స్టార్‌డమ్‌ను పెంచుకుంటూ ఎవరూ ఊహించని ఉన్నతస్థానంలో నిలిచాడు.



## 'మ్యాడ్ స్క్వేర్'పై ప్రేమను కురిపిస్తున్న ప్రేక్షకులకు కృత్ఞతలు

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన 'మ్యాడ్ స్క్వేర్' సినిమా థియేటర్లలో అడుగుపెట్టింది. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం, నేడు(మార్చి 28) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రానికి మొదటి షో నుంచే విశేష స్పందన లభిస్తోంది. మొదటి భాగానికి రెట్టింపు వినోదం 'మ్యాడ్ స్క్వేర్'లో ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. దీంతో షో షోకి వసూళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది. చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "మా మ్యాడ్ స్క్వేర్ సినిమా తెలుగు రాష్ట్రాలలో ఉదయం 8 గంటల షోతో మొదలై, సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. అన్ని షోలు హౌస్ ఫుల్ అవుతున్నాయి. భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మ్యాడ్ క్లోజింగ్ కలెక్షన్స్, మొదటిరోజే మ్యాడ్ స్క్వేర్‌కి వచ్చే అవకాశముంది. మేము ముందు నుంచి చెబుతున్నట్టు, ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా ఈ సినిమాని రూపొందించాము.

ఆ విషయంలో విజయం సాధించాము. ఈ వేసవిలో ప్రేక్షకులు మా సినిమా చూసి బాగా నవ్వుకోవాలని కోరుకుంటున్నాము. కుటుంబ ప్రేక్షకులకు కూడా ఈ సినిమా బాగా నచ్చుతుంది" అన్నారు.



## 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ సింగిల్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ %ూ/ూ% వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ ని మార్చి 31న రిలీజ్ చేస్తున్నారు. కళ్యాణ్ రామ్ స్టన్నింగ్ క్లాస్ లుక్‌లో, ఉద్రూతలూగించే మాస్ డ్యాన్స్ చేస్తూ కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ డ్రాప్ లో కార్నివాల్ వాతావరణం, డ్యాన్స్ ట్రూప్ పండుగ వైబ్ ని పెంచుతోంది. నాయల్ది మాస్ డ్యాన్స్ నంబర్ అని పోస్టర్ సూచిస్తోంది. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు.

## లవ్ యువర్ ఫాదర్ ప్రీ రిలీజ్

దివంగత లెజెండరీ సింగర్ SP బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ SP చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా %శ్రా% చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా %మీూా% మల్లా రెడ్డి వచ్చారు. ఈ సందర్బంగా హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ.. ముందుగా ముఖ్య అతిథి మల్లా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లా రెడ్డి ఈ సినిమాలో నటించి ఉంటే బాగుండని కోరారు. ఆయన ఈ సినిమాలో నటించి ఉంటే, పాన్ వరల్డ్ సినిమా అయ్యేదని, ఆయన నటించకపోవడం వల్ల పాన్ ఇండియా సినిమా అయ్యిందని అన్నారు. అలాగే శ్రీ హర్ష ఈ సందర్బంగా తన తల్లి దండ్రులను గుర్తు చేసుకున్నారు. ఈ సినిమాని నిర్మించిన తన తండ్రి రామ స్వామి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సినిమాని ఇంత అద్భుతంగా తీసిన డైరెక్టర్ పవన్ కేతరాజుకి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. మణి శర్మ లాంటి మ్యూజిక్ డైరెక్టర్ తన సినిమాకి సంగీతం ఇవ్వడం తన అదృష్టమని అన్నారు. అలాగే సింగర్ చరణ్, నటుడు ప్రవీణ్ తో కలిసి పని చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అలాగే ఈ సినిమాలో తనతో పని చేసిన కో స్టార్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనని, తన సినిమాని ఆదరించాలని, తనని ఎల్లప్పుడూ దీవించాలని ప్రేక్షకులను శ్రీ హర్ష కోరారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144